తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
10 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 65
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నీట్-పీజీ పరీక్షను వాయిదా కుదరదు

- వాయిదా పిటిషన్లను తిరస్కరించిన సుప్రీం

**తరంగాలు న్యూఢిల్లీ,** పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత

-మిగతా 2 లో



## సుప్రీంలో కవిత బెయిల్ పిటిషన్

సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్

న్యూఢిల్లీ,
హైదరాబాద్: భారాస ఎమ్మెల్సీ కవిత సుప్రీకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను తిరస్కరిస్తూ జులై 1న ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జాబితాలో కవిత పిటిషన్ లిస్ట్ అయింది.

-మిగతా 2 లో

# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి



- ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు
- నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం.
- ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి మీ భవిష్యత్తుకు పెట్టుబడి
- ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి

**తరంగాలు–హైదరాబాద్**

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా

-మిగతా 2 లో



## ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం

- ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ
- వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
- రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**తరంగాలు–ఖమ్మం,**

రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం

-మిగతా 2 లో



## నగరంలో డిజిటల్ సర్వే

- చాపకింది నీరులా వివరాల సేకరణ
- సమగ్రతకోసమే అంటున్న ఆమ్రపాలి
- అయినా ప్రజల్లో తొలగని అనుమానాలు

**తరంగాలు–హైదరాబాద్,**

హైదరాబాద్‌లో ఇప్పుడు ఇంటింటి సర్వే జరగబోతోంది. గతంలో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇంటింటి సర్వే జరిపింది. దాని వల్ల ఒనగూరిన ప్రయోజనాలేంటో తెలియదు. దాని వివరాలు కూడా బయట పెట్టలేదు. తాజాగా నగరంలో కొత్తగా చేపట్టే సర్వే దేనికి ఉద్దేశించిందో కూడా చెప్పడం లేదు. అయితే డిజిటల నంబర్లు కేటాయిస్తామని అంటున్నా..ఆస్తి మదింపునకే

-మిగతా 2 లో

# సుంకిశాల ఘటనకు సీఎం రేవంత్‌దే బాధ్యత



- సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం
- రిటైనింగ్ వాల్ కూలినా ఎందుకు దాచి పెట్టారు
- సుంకిశాలతో నగర నీటి అవసరాలు తీర్చాం
- నగర నీటికోసం చంద్రబాబు, వైఎస్ కృషి చేశారు
- మంచి జరిగితే వారి ఖాతాలో..లేకపోతే మా ఖాతాలోనా?
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**తరంగాలు–హైదరాబాద్,**

సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టు ప్రారంభించా మని చెప్పారు. ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే భారాస ప్రభుత్వమని పేర్కొన్నారు. నాగార్జునసాగర్‌లో డెడ్‌స్టోరేజ్ ఉన్నా హైదరాబాద్‌కు నీటి కొరత రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కృష్ణా నదికి నాలుగేళ్లు నీరు రాకపోయినా సుంకిశాల ప్రాజెక్టుతో నీటి ఇబ్బందులు రావు. బెంగళూరు, ఢిల్లీ, చెన్నైలో నీటి ట్యాంకర్ల కోసం

-మిగతా 2 లో




## ఆందోళన వద్దు.. కాంట్రాక్టరే భరిస్తారు

- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు సరికాదు: గుత్తా

నల్లగొండ,
బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల పంప్ హౌజ్ పనులు జరిగాయని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను శుక్రవారం మంత్రులు పరిశీలించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి ఉత్తమ్ సుంకిశాల

-మిగతా 2 లో

## మనీష్ సిసోడియాకు భారీ ఊరట



- బెయిల్ మంజూరు చేసిన సుప్రం కోర్టు
- 17 నెలల సుదీర్ఘ కాలంతరవాత విముక్తి

న్యూఢిల్లీ,
సిసోడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీం మంజూరు చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం

-మిగతా 2 లో

## ప్రజల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యం

- బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా
- తెలంగాణ డీజీపీ జితేందర్



హైదరాబాద్,
ప్రజల భద్రత, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హ్యాకథాన్-2024' కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించాం. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశాం. గత ఏడాదిలో సైబర్ క్రైమ్ వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు రూ.150 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా తిరిగి అందజేశాం. ఈ హ్యాకథాన్‌లో దేశ విదేశాల నుంచి సుమారు 10వేల మంది పాల్గొనడం

-మిగతా 2 లో

## నీట్-పీజీ పరీక్షను వాయిదా కుదరదు

(మొదటి తరువాయి)

ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు.
అయితే, నీట్–యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## సుప్రీంలో కవిత బెయిల్ పిటిషన్



(మొదటి తరువాయి)

జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. గత ఐదు నెలలుగా కవిత తిహాడ్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే.
మరోవైపు.. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తిహాడ్ జైలు నుంచి 17 నెలల తర్వాత ఈ సాయంత్రం బయటకు వచ్చారు.

## నగరంలో డిజిటల్ సర్వే

(మొదటి తరువాయి)

అన్న విమర్శలు కూడా ఉన్నాయి. సర్వేపై ఎలాంటి అపోహాలు అసవరం లేదని కమిషన్ ఆమ్రపాలి స్పష్టం చేశారు. జీఐఎస్ సర్వేతో ఇంటింటికీ ఓ డిజిటల్ అడ్రెస్ ఐడీ ఇస్తారని దాని ఆధారంగానే ఇకపై సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఐడీని ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. సర్టిఫికేట్లు ఇతర డాక్యుమెంట్లు ఈ ఐడీ ఆధారంగానే నేరుగా ఇంటికి వచ్చే వెసులుబాటు ఉందన్నారు. అత్యవసర సేవలు కూడా వేగంగా అందుకోవచ్చని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల్లో జరిగే అలసత్వాన్ని కట్టడి చేయొచ్చని అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైనా సేవలు అందించేందుకు జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సేవల్లో జవాబుదారీతనం పెంచేందుకు ఈ సర్వే ఉపయోపడుతుందని అన్నారు. సర్వే చేస్తున్నారని తెలిసి ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించే ప్రయత్నం చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, యుటిలిటీస్ జియో ఫెన్సింగ్ అవుతాయన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బంది వ్యక్తిగత సమాచారం అడగబోరని అమ్రపాలి అన్నారు. ఆధార్, పాన్ కార్డ్ వివరాలు తెలుసుకోరని పేర్కొన్నారు. సర్వే చేసే సిబ్బంది ఆ ప్రాంతంలో ఉన్న భవనాలు సొంత భవనాలా, ప్రభుత్వ భవనాలా, వాణిజ్య భవనాలా, అపార్టమెంటా, గ్రూప్ హౌసింగ్, లేకా ప్రార్థనా మందిరమా, ఖాళీ స్థలాలు ఎవరిది అనేది తెలుసుకో నున్నారు. భవనం లేదా ప్లాట్ ఫొటోలు. భవనానికి పేరుంటే పేరు, ఇంటిముందు రోడ్డు వెడల్పు, ప్లింత్ ఏరియా, ఎన్ని అంతస్తులు, ఎన్ని ప్లాట్స్, ఎన్ని లిఫ్టులు, పార్కింగ్ ఏరియా ఎంత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల వివరాలు సేకరిస్తారని తెలుస్తోంది. ఈ సర్వే కాస్ట్ రూ. 22 కోట్లుగా చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 158 కిలోమీటర్ల మేర డ్రోన్ సర్వే పూర్తయినట్టు తెలిపారు. 1,14,020 ఇళ్ల డిజిటలైజేషన్ జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్ బీకాలనీ, ఉప్పల్, హయత్‌నగర్‌లో సర్వే నడుస్తోందన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు ఇవ్వాల వద్దా అనేది ఎవరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు, నగరాల్లో ఈ సర్వే చేపట్టారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి సర్వే విజయవంతంగా పూర్తి అయిందన్నారు.

## ఆందోళన వద్దు.. కాంట్రాక్టరే భరిస్తారు

(మొదటి తరువాయి)

పంప్ హౌజ్ ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వానికి తెలిసింది.. వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు విచారణ చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ అమెరికా నుంచి తిరిగి వచ్చిన తరువాత వారితో చర్చించి తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దక్షిణ తెలంగాణ నిర్లక్ష్యానికి గురైందన్నారు. సుంకిశాల ఘటనపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జరిగిన ఘటన చిన్నదేనని, నష్టం కూడా తక్కువేనని, దానిని కాంట్రాక్టరే భరిస్తారని ఉత్తమ్ చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణం పూర్తి కావడానికి ఒకటి, రెండు నెలలు ఆలస్యం అవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్ఎల్బీసీని తాము పూర్తి చేస్తామని చెప్పారు. డిండి ఎత్తిపోతల పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ఎందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సుంకిశాల ప్రాజెక్టు కూలడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతే కారణం అని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. సుంకిశాలలో నిర్మించిన ప్రాజెక్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. ప్రాజెక్టు కూలిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామ న్నారు. జరిగిన నష్టాన్ని నిర్మాణ సంస్థే భరిస్తుందన్నారు. ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నామని.. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సుంకిశాల పంప్ హౌస్ ను ఎందుకు ప్రారంభించారో కేసీఆర్, కేటీఆర్ కే తెలియాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జంట నగరాలకు తాగునీరు అందించేందుకు సుంకిశాల అవసరం లేదని అన్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

(మొదటి తరువాయి)

చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు. రాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుక్ టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మెరికాలోని అన్ని ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.

# ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం

(మొదటి తరువాయి)

చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్రన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్‌పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# సుంకిశాల ఘటనకు సీఎం రేవంత్‌దే బాధ్యత

(మొదటి తరువాయి)

ప్రజలు పోరాడుతున్నారు. హైదరాబాద్‌లో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి లేదు. నగరంలో 50 ఏళ్ల తాగునీటి అవసరాలకు సరిపడేలా ప్రణాళికలు చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్‌కు తీరని నష్టం. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ఘటన గురించి సభలో ఎందుకు ప్రకటన చేయలేదని అన్నారు. కావాలనే దీనిని దాచి పెట్టారని మండిపడ్డారు. విపత్తు జరిగిన విషయం ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా నొక్కి పెట్టారా? వద్దని వారించినా ఒత్తిడితో గేట్లు బిగించారని ఇంజినీర్లు చెబుతున్నారు. హడావుడి పనులతోనే సుంకిశాల ప్రమాదం జరిగింది. ఇంజినీర్ల పర్యవేక్షణ, పురపాలక శాఖ అజమాయిషీ లేకుండా పనులు చేపట్టారు. సుంకిశాల ఘటనకు ముఖ్యమంత్రిదే బాధ్యత అని ఆరోపించారు. మంచి అయితే వారి ఖాతా, చెడు అయితే మా ఖాతాలో వేస్తున్నారు. కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాదు. సుంకిశాలను భారాస బృందం సందర్శిస్తుంది. విశ్రాంత ఇంజినీర్లను కూడా సుంకిశాలకు తీసుకెళ్తాం. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్ నగర త్రాగునీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టును నిర్మించారని తెలిపారు. నల్గొండ రైతులు సాగునీటి అవసరాలు తీరకుండా హైదరాబాద్ నగరానికి సుంకిశాల నీళ్లను ఎట్లా తీసుకువెళ్తారని ఆందోళన చేశారన్నారు. రైతులను ఒప్పించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 90 మిలియన్ గ్యాలన్ల నీళ్లను సుంకిశాల నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి ఇచ్చారని గుర్తుచేశారు. వైఎస్ హయాంలో 108 మిలియన్ గ్యాలన్ల నీటిని హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం ఇచ్చారన్నారు. కేసీఆర్ వచ్చాక కాళేశ్వరం, సీతారామ లాంటి ప్రాజెక్టులు కట్టి రైతుల్లో సాగునీటికి ధోకా లేకుండా చేశారని తెలిపారు. కేసీఆర్ సుంకిశాల విషయంలో నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా హైదరాబాద్ నగరానికి త్రాగు నీళ్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. తాము సుంకిశాలకు వెళ్లి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. సుంకిశాల నుంచి మూడు పైప్ లైన్ల ద్వారా నీళ్లను ఎత్తిపోసి హైదరాబాద్ నగరానికి నీళ్లను తీసుకువచ్చామన్నారు. ఎల్లంపల్లి నుంచి గోదావరి నీళ్లు, సుంకిశాల నుంచి క్రిష్ణా నీళ్లు, మల్లన్న సాగర్ నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి తేవడమే లక్ష్యంగా కేసీఆర్ పని చేశారని చెప్పుకొచ్చారు. ఢిల్లీలో నీటి కోసం యుద్దాలను చూస్తున్నామని... కానీ హైదరాబాద్ నగరానికి అలాంటి పరిస్థితి రాలేదన్నారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నీళ్లను తేవడంలో కృషి చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీతారామను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినట్లు భట్టి విక్రమార్క గొప్పలు చెప్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం దిగిపోయాక ప్రభుత్వం సుంకిశాలను పట్టించుకోలేదని... అయితే హైదరాబాద్ నగరంలో త్రాగునీటికి ఇబ్బందులు వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వానికి సుంకిశాల గుర్తుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ పాలన పడకేసిందన్నారు. సుంకిశాల రిటైనింగ్ గోడ కూలిన రోజు ఆగస్టు 2న అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం వచ్చిందా? లేదా? అనేది స్పష్టం చేయాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి రాకపోతే అంతకంటే సిగ్గుచేటు లేదని విమర్శించారు. ప్రభుత్వానికి తెలిసినా వారం రోజులు దాచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హడావిడిగా ప్రభుత్వం గేట్లు అమర్చడం వలన ప్రమాదం జరిగిందన్నారు. కూలీలు షిఫ్టు మారే సమయంలో రిటైనింగ్ వా ల్ కూలడంతో ప్రమాదం తప్పిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకుని పాలన గాలికి వదిలేశారని వ్యాఖ్యలు చేశారు.

## మనీష్ సిసోడియాకు భారీ ఊరట

(మొదటి తరువాయి)

విచారించింది. విచారణ పూర్తయిన అనంతరం కొద్ది రోజుల క్రితం తీర్పును రిజర్వ్ చేసి నేడు వెలువరించింది. ఈ క్రమంలోనే 17 నెలల తర్వాత మనీష్ సిసోడియా బయటకు రానున్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ మద్యం విధానం కేసులో బెయిల్ లభించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ సుప్రీం బెయిల్ ఇచ్చింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేసు విచారణలో పురోగతి లేకపోతే... ఒక పరిమితి దాటిన తర్వాత జైలులో ఉంచలేరని పేర్కొంది. అలా కాదు అని... జైలులో ఉంచాలి అనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. బెయిల్‌కి అప్లికేషన్ పెట్టుకోవడం, బెయిల్ పొందడం వారి హక్కు అని ధర్మాసనం పేర్కొంది. సిసోదియాకు బెయిల్ ఇవ్వొద్దు అని దర్యాప్తు సంస్థలు చేసిన వాదనలు అన్నింటినీ ధర్మాసనం తోసిపుచ్చింది. విచారణ ఆలస్యం కావడానికి సిసోడియా కూడా కారణమన్న ట్రయల్ కోర్టు ఆదేశాలను సైతం పక్కనబెట్టింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ అనేది నియమమని.. జైలు మినహాయింపు అని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహరించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సిసోడియా బెయిల్‌ను ఈడీ, సీబీఐ వ్యతిరేకించాయి.

## ప్రజల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యం

(మొదటి తరువాయి)



సంతోషంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం‘ అని డీజీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా పెట్టామని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరానికి అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నగరంలోని బంగ్లాదేశీయులపై నిఘా ఉంచామని.. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుదుకు తెలంగాణ పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ చెప్పారు.

# ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు అందుకున్న గుర్రాల నాగరాజు

**-అవార్డు అందజేసిన బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న - హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్**
**-చిక్కడపల్లిలోని త్యాగరాయ కళాభవనంలో ఎస్ ఎల్ పి,ఎస్ జే అర్ సంస్థల ఆధ్వర్యంలో పురస్కారాలు**
**-పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులు,గాయకులు, ఆధ్యాత్మిక వేత్తలు,కవులు, కళాకారులు,సినీ నిర్మాతలు**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్ట్ గా కొనసాగుతూ పలు ప్రింట్,అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ , సామాజికంగా, రాజకీయంగా ప్రజలను, యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజుకి ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు (పురస్కారం) లభించింది.ఈ అవార్డు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్, ఎస్ జే అర్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హైదారాబాద్ లోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళాభవనంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందనీ , నిజానికి జర్నలిజం వృత్తి అంటేనే కత్తిమీద సాములాంటిదని ఎన్నో ఒడిదోడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. జర్నలిస్ట్ అంటేనే వేతనం లేని కలం కార్మికులు వారికి ఇలాంటి అవార్డులతో అయిన గుర్తింపు ఇవ్వడం మా లాంటి ఎందరో జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. మీడియా రంగ ప్రయాణంలో గతంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలైన న్యూస్ టివి 99, ఎస్ ఎస్ సి న్యూస్ ఛానెల్ , ఎస్ 10, ఇండియన్ హెరాల్డ్,కానుక దినపత్రిక, సామాజిక తెలంగాణ పత్రికలలో ప్రజా సమస్యలపై నిరంతర వార్త రచన ,పలు ప్రత్యేక కథనాలు రాశానని ప్రస్తుతం క్యూ న్యూస్ , శనార్తి తెలంగాణ పత్రికలో కూడా పని చేస్తూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్థానని అన్నారు.ఈ అవార్డులు అందించిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న,ఎస్ జే అర్ ఫౌండేషన్ చైర్మన్ లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా, సర్దార్ పంజాల వెంకటేశ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ, ప్రముఖ ఆధ్యత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి,ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ శానుర్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటీ పార్లర్ ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో రోజా బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన రుస్తాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్ . ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మహిళలు ఇలా అన్ని రంగాలలో ముందుండాలని, స్వయం ఉపాధి తో ఆర్థికంగ ముందుకేలని వారు అన్నారు. మహిళా చైతన్యవంతులు అయితే ఆ కుటుంబం ఆర్థికంగ సమాజంలో మంచి స్థాయిలో ఉంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చేర్మెన్ ధనావత్ రాంజీ నాయక్, మోతిలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి వెంకటేష్ యాదవ్,మడోత్ రాములు, బాలోజి నాయక్, కాపురా నాయక్,బింగి అశోక్ గౌడ్,యాదగిరి, పంచాయతీ కార్యదర్శి గణేష్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**-మంత్రి పొంగులేటి ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీసు ఇన్ చార్జ్ తుంబూరు దయకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ హెచ్ 16 ఐఎన్టీయూసీలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ , నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ బోనకల్ అడ్డా డ్రైవర్లు చేరడం జరిగింది. పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు చట్టాలుగా మార్చడం సరికాదని అన్నారు. కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తార్ మియా , ప్రధాన కార్యదర్శులు బొడ్డు సైదులు, తోట సైదులు ,ఉపాధ్యక్షులు మధు గౌడ్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు జానీ, కుక్కల రామకృష్ణ, సహయ కార్యదర్శి రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో బాధపడుతున్న గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు తక్షణమే వైద్య సేవలు అందించాలి

**-వైద్యులు వారి దగ్గరికి వచ్చి సేవలు అందించాలి**
**-ఆపతి వెంకట రామారావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా తల్లాడ :**
గ్రామీణ ప్రాంతాలలో జ్వరంతో బాధపడుతున్న ప్రజలకు తక్షణమే ప్రభుత్వ వైద్య సహాయం అందించాలి. వైద్యులు వారు చెంతకే చేరాలని తల్లాడ మండలం లోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఈ సీజన్లో ప్రతి ఇంటికి జ్వరంతో బాధపడుతూ ప్రజలు చాలా త్రీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారు.ఈ సమస్యను భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి వారి బాగోగులు తెలుసుకొని ఈరోజు తల్లాడ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ రత్న మనోహర్ కి వివరించి వినతి పత్రం సమర్పించ నైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మండలంలో ఏ గ్రామం చూసినా ప్రతి కుటుంబం జ్వర బారినపడి గత వారం రోజుల నుంచి తీవ్రమైనటువంటి అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు ప్రజలకు ప్రభుత్వ వైద్యులు అందుబాటులో లేక గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కొందరు మధ్యవర్తులను ఆశ్రయించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు వారు రోగులకు తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల యొక్క రోగాలతో చెలగాటమాడుతూ నగరంలోని పెద్ద ఆసుపత్రులకు పంపిస్తూ ప్రజలనుంచి వేల రూపాయలను దండుకుంటున్నారని అన్నారు ఈ ప్రక్రియను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ప్రభుత్వ వైద్యులు ఏఎన్ఎం లు వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి ప్రజల బాగోగులు చూసుకోవాలని జ్వర బాధితులు ఎక్కువగా ఉన్న గ్రామాలలో ప్రత్యేక వైద్యులను పిలిపించి క్యాంపులు నిర్వహించి సరైన మందులు ఇచ్చి పారిశుభ్రతను తెలియజేసి ప్రజల ఆరోగ్యం బాగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో కొందరు వైద్యుల పేరుతో ఇంజక్షన్లు చేసి ప్రజల ప్రాణాలను బలిగొంటున్నటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయనితెలిపారు ప్రభుత్వం ఇలాంటి వారిపై చర్యలు చేసుకోకుండా వదిలేశారని తెలిపారు ఇలాంటి ఇంజక్షన్లు చేసే నకిలీ వైద్యులను నియంత్రణ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు కనుక తక్షణమే ప్రభుత్వ డాక్టర్లు స్పందించి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తక్షణమే ప్రజలకు వైద్యం అందించకపోతే భాజపా ఆందోళన చేస్తుందని ప్రజలకు వైద్యం చేసేంతవరకు ప్రజల తరఫున మండల శాఖ పోరాడుతుందని తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ తెజావత్ బాలాజీ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లానాగులు మండల కార్యదర్శిరాయల రమేష్ మండల ఉపాధ్యక్షులుతమ్మిశెట్టి కృష్ణ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తిరుపతి రెడ్డి



**తరంగాలు న్యూస్ పాలకుర్తి....**
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాన్ల యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశానుసారం పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బక్క సోమలింగం ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు హనుమాన్ల తిరుపతిరెడ్డి వారి కుటుంబాన్ని భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాకపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార్ గౌడ్, మెరుగు మల్లేశం గౌడ్, చిలువేరి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య పాల్గొన్నారు.

## నూతన మొబైల్ షాప్ ని ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ కి చెందిన నీలం సురేష్ ఎఫ్ సి ఐ దగ్గర నూతన మొబైల్ షాప్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్. ఈ సంధర్భంగా భార్గవ్ మాట్లాడుతూ సురేష్ నిర్వహించే వ్యాపారాన్ని అందరూ ప్రోత్సహించి వెన్ను దన్నుగా నిలవాలని, వ్యాపారంలో మంచిగా అభివృద్ధి చెందాలని కోరుతున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్,అమృతం సత్యం,గోంగటి సైదిరెడ్డి, యం.డి. ఖాదర్, కందగట్ల అశోక్, పాతూరి ప్రసాద్,తెలుకుంట్ల శేఖర్, సముద్రాల వినయ్, కోల నాగరాజు, అంగోతు చక్రి, అవుట శ్రీను, ప్రవీణ్,ఐల శ్రీను, కిరణ్,బద్దుల శ్రీను, విజయ్, శ్రీకాంత్, యాదగిరి, అనిల్, హరీష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి



**తరంగాలు కుత్బుల్లాపూర్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి స్వచ్ఛతనం పచ్చదనం అనే కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం లాంటి కార్యక్రమాలు విద్యార్థులకు పరిశుభ్రమైనటువంటి ఆరోగ్య జీవన విధానానికి ఎంతగానో తోడ్పడతాయని సదుద్దేశంతో విద్యార్థులకు వీటి పట్ల అవగాహన పెంచే విధంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం లోని ఎస్ .పి. ఆర్ గ్లోబల్ స్కూల్ నందు జిహెచ్ఎంసి అధికారులు నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసి ప్రాక్టికల్ గా వారికి మన పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో కళ్ళ కట్టేలా చూపించిన ఎస్ .పి .ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి.

# విజయవంతంగా సాగిన 5వ రోజు స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమం





## -ఎమ్మెల్యే- బిఎల్ఎఫ్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గంలో 5వ రోజు పలు చోట్ల నిర్వహించిన స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ మిర్యాలగూడ పట్టణంలోని బక్కల్వాడి ఉన్నత పాఠశాలలో ఫారెస్ట్ రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.. అనంతరం మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి ఇంకుడు గుంతలు తీయడం జరిగింది .. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం విజయవంతం గా పూర్తి చేసిన అధికారులకు , ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం కేవలం ఈ ఐదు రోజులు మాత్రమే కాకుండా నిరంతరం కొనసాగాలని ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా స్వీకరించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## స్వఛ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య







**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టువంటి స్వచ్ఛధనం పచ్ఛధనం కార్యక్రమంలో శుక్రవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ముందుగా వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. గ్రామం పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు.గ్రామంలో సాగు తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం జరిగిందని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చదువులను శ్రద్ధతో ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ ఉపయోగపడతాయి

### -ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**తరంగాలు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ గాయత్రి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫన్ స్టోన్" ప్లే స్కూల్ ను శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ప్లే స్కూల్స్ చదువులను ఇష్టంగా ప్రారంభించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సమ్మయ్య నేత, క్రిష్ణ, మాధవ రెడ్డి, శ్రీదేవి రెడ్డి, విజయ్ హరీష్, అచ్యుత వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడుటకు కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు



**తరంగాలు మేడ్చల్ - మల్కాజిగిరి**

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వము భూములను పరిరక్షించుకొనుటకు, భూముల సర్వే ను పైలెట్ ప్రాజెక్టు క్రింద నిర్వహించి, కెఎంఎల్ మ్యాప్ (గూగుల్) లో పొందపరచాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో జిల్లాలోని భూముల సర్వే పై అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఖచ్చితమైన ప్రమాణాలతో జిల్లాలోని నిషేధిత భూములు, రక్షణ శాఖ, అటవీశాఖ, సీలింగ్ భూములు, అసైన్డ్ భూములు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన భూములను సర్వే చేసి, ఎలాంటి పొరపాటు లేకుండా పక్కాగా సర్వే నిర్వహించి, ఆ భూముల వివరాలను సాంకేతికంగా కిహెూల్ మార్కప్ లాంగ్వేజ్ మ్యాప్ (గూగుల్) లో త్వరితగతిన పొందపరచాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఎల్ ఆర్ ఎస్ లో భాగంగా లేవట్ల రెగ్యులరైజేషన్ బిల్డింగ్ పర్మిషన్స్ టీజీ ఐపాస్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి మ్యాప్ లో సూచించబడిన భూముల వివరముల ప్రకారము అనుమతులు ఇచ్చుటకు సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ భూముల వివరముల ను మండల స్థాయి, రెవెన్యూ డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలలో శాశ్వత రికార్డుల గా సిద్ధం చేసి భద్రపరచాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.రక్షణ శాఖ, అటవీశాఖ భూములకు సంబంధించి సరిహద్దులను గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, తహశీల్దారులు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

దత్తయిపల్లి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ర్యాలీగా వెళ్ళుతు గ్రామ ప్రజలకు అవగాహన కలిపిస్తూ వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలి, వర్షపు నీరు నిలువ ఉండడం వలన దోమలు ఆవసాన్ని ఏర్పరచుకొని దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతిని పెచుకొని మనుషులపై దాడి చేసి మలేరియా, ఫైలేరియా మొదలైన వ్యాధులకు గురి కావాల్సి వస్తుంది కావున ప్రజలు అప్రమతంగా ఉండాలని అవగాహన కల్పించారు.

## బొమ్మలరామారంలో అన్నపూర్ణ మెస్ ప్రారంభించిన కల్లూరి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో శుక్రవారం రోజు జూపల్లి రవికుమార్ అన్నపూర్ణ మెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని హెూటల్ ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ ప్రజలు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.


## ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవ స్ఫూర్తితో హక్కులకై, సంస్కృతి రక్షణ కోసం పోరాడండి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

దామరచర్ల గురుకుల పాఠశాలలో జరిగిన గిరిజన దినోత్సవ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రవినాయక్, సీనియర్ నాయకులు పాపానాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 9 న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాలలో రాజకీయాలకు అతీతంగా గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా వివక్ష చూపుతున్నాయని ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని సైతం పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, స్వయంపాలన, జీవన విధానం, సంస్కృతి,ఆచార వ్యవహారాలను గౌరవించడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు,విద్య,ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిందన్నారు. ఆగస్టు 9 ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 9వ తేదీన జరుగుతున్న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న గిరిజన తెగల జీవన విధానం, సంస్కృతి, ఆచారాలు,ఆహారఅలవాట్లపై కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు,చట్టాలను కాలరాస్తూ 2023లో నూతన అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. దీనివలన కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు బలవంతంగా అడవుల నుండి గెంటివేయబడతారని అన్నారు. కేంద్ర, ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్ నాయక్,ఎర్రనాయక్,శ్రీను నాయక్, నాగేశ్వర్రావు, విజయ్, సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద్,రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి విగ్రహం నాభిశిల ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో శుక్రవారం రోజు పోచమ్మ తల్లి విగ్రహం,నాభిశిల ప్రతిష్ట మహెూత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి విచ్చేసిన బీర్ల ఐలయ్య గారిని గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి స్వామివారి ఆశీర్వాదం అందజేశారు.ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారూ. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్ట్ వెంకటరెడ్డికి సంతాప సభ

**-జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివి**
**-టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ప్రెస్ క్లబ్ :**
సీనియర్ జర్నలిస్ట్ వెంకటరెడ్డి మృతికి టీజేఎఫ్ ఘన నివాళి అర్పించారు.దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా పనిచేసిన ఏలేటి వెంకట్ రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శుక్రవారం టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన జర్నలిస్ట్ వెంకటరెడ్డి సంతాప సభ లో వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవిలు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా వెంకటరెడ్డి టీజేఎఫ్ యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేసి యూనియన్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఇళ్ల స్థలాలు వచ్చే సమయంలో వెంకట్ రెడ్డి మృతి చెందటం బాధాకరమన్నారు. జర్నలిస్టు వెంకటరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం, ఇతర సాయాలు అందించేందుకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. వెంకట్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు విజేత, టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, జానీ పాషా, యలమందల జగదీష్, నరేందర్, ఈశ్వరి, భారతి, కొరకొప్పుల రాంబాబు, కరీష అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్ రెడ్డి పానకాలరావు, రమేష్, వెంకటకృష్ణ, రోసిరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, సాయి, హుస్సేన్, వెంకటాద్రి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి.అప్పారావు, యాదగిరి, కుమార్, రవి, వెంకటేష్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ రావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు మంగ వినయ్ (25) అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన గోళ్ల పెద్ద భిక్షం ఒక క్వింటాల్ బియ్యాన్ని శుక్రవారంఅందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బెలిదే నాగేశ్వర్,గోళ్ల అవినాష్,పాలెర్ల మహేష్,గోళ్ల ప్రవీణ్,మైసోళ్ల వెంకటేష్,గోళ్ల నవీన్,గోళ్ల శ్రీనివాస్, గోళ్ల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలు,సౌచాలయం ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



**తరంగాలు కుత్బుల్లాపూర్**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ ఎం పి పి ఎస్ స్కూల్లో డివిజన్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి కళ్యాణి దంపతులు 6.5 లక్షల సొంత నిధులతో సౌచాలయం నిర్మించారు. అదేవిధంగా స్కూలుకు సీసీ కెమెరాలను సమకూర్చారు వాటి ప్రారంభించాడానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, జీడిమెట్ల సిఐ మల్లేష్ లు సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సొంత నిధులతో స్కూల్ లో టాయిలెట్స్ నిర్మించడం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మంచి సేవా గుణం అన్నారు. ద్వారంపూడి నాగిరెడ్డి కళ్యాణ్ దంపతులను అభినందించారు. అనంతరం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ ధర్మిశెట్టి తులసి, డిసిసి ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, సుభాష్ నగర్ ఫేస్ వన్ అధ్యక్షులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ ఎస్ ఐ ను కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు



**తరంగాలు కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలభోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు.అనంతరం శాంతిభద్రతల విషయంలో కటినంగా వ్యవరించాలని శాంతిభద్రతలు పరిరరక్షించడం లో భాగంగా టీపీసీసీ లేబర్ సెల్ తరపున తమవంతు సహాయ సహకారం అందిస్తామని వారికి తెలియజేసారు. మూసాపేట్, జనతానగర్, గూడ్స్షెడ్ రోడ్డు లో సాయంత్రం సమయంలో మహిళలు, విద్యార్థులు తమ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో కొంతమంది పోరంబోకులు, ఆకాతాయిలు తాగుబోతులు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని, పెట్రోలింగ్ పెంచి మహిళలు,విద్యార్థినులకు కు రక్షణ ఇవ్వాల్సిందిగా వారికి సూచించారు. అనంతరం ఇంద్రాసెనా రెడ్డి స్పందిస్తూ తప్పకుండ పెట్రోలింగ్ పెంచి సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు సప్పిడి భాస్కర్, రమేష్ పాటిల్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం 64 వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళ పంపిణీ కార్యక్రమం చేపట్టారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పుసుకూరు లింగస్వామి,బత్తిని వరుణ్,బత్తిని అరుణ్, చిన్నపాక నరేందర్, మైసొల్ల వినోద్,మైసోల్ల ప్రవీణ్,బుగ్గ ఉదయ్, రేవల్లి వినేష్,ఓర్సు మనోజ్,పబ్బు శివ, చిప్పలపల్లి విన్ను, తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకు ఉపయోగించే విదానంపై గీతా కార్మికులకు శిక్షణ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి పల్లి కాటమయ్య గుడి వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత వృత్తిలో గీత కార్మికులకు ప్రమాద నివారణ కోసం ఇవ్వనున్న కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకును గీత కార్మికులు ఎలా ఉపయోగించాలో గీత కార్మికులకు శిక్షణ ఇస్తున్న సేఫ్టీ మోకు ట్రైనర్లు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ,జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, పాల్గొన్న వివిధ జిల్లాల మండలలా గీత కార్మికులు.

# కుసుమంచి ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన జె నాగరాజు

**తరంగాలు/పాలేరు ఆర్సి:-**



కుసుమంచి మండల నూతన ఎస్ఐ జె నాగరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ఎస్ఐ గా ఉన్న కిరణ్ కుమార్ టాస్క్ ఫోర్స్ కు బదిలీ అయ్యారు నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ జె నాగరాజుకు మండలానికి చెందిన పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# ప్రభుత్వ విప్ బీర్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరికలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెసు పార్టీలో చేరారు. చేరిన వారిలో మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉన్నత పాఠశాల ఎస్ఎంసి మాజీ చైర్మన్ వీరసరపు వెంకన్న, మరియు సీనియర్ నాయకులు గట్టు శీను, ఇంజమూరి నరసింహ, ఇంజమూరి నరేష్, గట్టు యాదగిరి, గడ్డమీది చంద్రయ్య, కోరే బీరయ్య ,వనం నరసయ్య తదితరులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

# నాగపంచమికి భక్తి శ్రద్ధలతో మహిళలు పూజలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నాగుల పంచమి సందర్భంగా నాగ దేవతకి మాజీ రైతు బంధు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ తో కలిసి తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా యాస కవిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు నాగ పంచమి శుభాకాంక్షలు తెలిపారు . నాగ దేవతని అత్యంత భక్తి భావంతో పూజిస్తే కష్టాలు పోయి శుభాలు జరుగుతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో మహిళలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు .

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం





## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా: కొత్తగూడెం :**
రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి పాల్గొన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో సుమారు కోటి 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని అన్నారు. అటవీశాఖ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా లక్ష్మీదేవి పల్లి మండలం చాటకొండ బీట్ లో స్వచ్ఛతనం-పచ్చదనం ముగింపు లో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తర్వాత వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వన మహోత్సవ లక్ష్యాలను అందరూ సాధించాలని సూచించారు. కొత్తగా పోడు వ్యవసాయం ఎవరూ చేపట్టరాదని చేపట్టిన యెడల చర్యలు తప్పవని తెలిపారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు అటవీ శాఖ అధికారులు జామాయిల్ పెంపకం తదితర పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజనులతో స్నేహభావంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం గిరిజనుల దాడిలో మరణించిన శ్రీనివాస్ రేంజర్ కుటుంబ సభ్యులకు 500 గజాల ఇంటి స్థలం పట్టాని రెవెన్యూ మంత్రిగా త్వరలో అందజేస్తానని తెలిపారు. పాల్వంచ మండలంలో సుమారు 50 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ టెన్నిస్ కోర్టులో 70 నుంచి 80 మంది నిత్యం శిక్షణ పొందేలా రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులతో కలసి టెన్నిస్ ఆడారు. ఖేలో ఇండియా లో భాగంగా ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. క్రీడాకారులతో మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలోమొక్కను నాటారు. జిల్లా ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీ వారు 6,00,000 రూపాయల బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి వివిధ ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగింది అని అన్నారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం పనిలో శిక్షణ ప్యాకింగ్ బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పడం మిని ఇండస్ట్రీయల్ పార్క్, వడ్డీ రుణాలు, లోన్స్, మరియు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయుట ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అక్క చెల్లెమ్మలందరు ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. కొత్తగూడెం లో మొత్తం 5 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటలా ఉండాలన్నారు. నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యా చందన, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మెప్మా డీఎంసీ రాజేష్, మహిళా సంఘ సభ్యులు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పిల్లలు ఉన్నారు కానీ చదువు చెప్పే పంతులు లేడు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం గ్రామంలో చదువుకుంటానికి పిల్లలు ఉన్నను చదువు చెప్పే పంతులు లేకుండా పోయారు. గత ఎనిమిది రోజుల నుండి పిల్లలు పంతుల్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలలో పాఠాలు చెప్పే టీచర్ ప్రమోషన్ పొంది బదిలీపై వేరే ఊరు వెళ్లడంతో పిల్లలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ సిఆర్పి నరసయ్య పర్యవేక్షణలో పిల్లలు ఉంటున్నారు. సి ఆర్ పి లు పిల్లలకు చదువులు ఎలా చెపుతారు అని తల్లిదండ్రులు వాపోతున్నారు. పిల్లలకు వచ్చిన చదువు కాస్త పోయే పరిస్థితిలో ఉంది. ఇప్పటికైనా యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు అంటున్నారు. దీనిపై ఎం ఈ ఓ శ్రీధర్ ని వివరణ అడగగా మండలంలో నాలుగు గ్రామాల పాఠశాలలో సింగిల్ టీచర్స్ సమస్య ఉన్నందున ఎవరిని అడ్జస్ట్ చేయాలన్నా కుదరడం లేదు కావున మంగళవారం వరకు ఈ సమస్యను పరిష్కారం అయ్యేలా చూస్తామని వారు తెలియజేశారు.

## యాదగిరిగుట్ట రూరల్ ఎస్సైని సన్మానించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రూరల్ ఎస్సై మిరాల అనిల్ కుమార్ ని శుక్రవారం రోజున నీడ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, వికలాంగుల సంఘం ఆత్మకూరు(ఎం) అధ్యక్షులు మజ్జిగ మల్లయ్య, నంద రమేష్ నూతనముగా జాయిన్ అయినా అనిల్ కుమార్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు(ఎం)మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం రోజు పర్యటించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండలం రాయపల్లి గ్రామంలో గౌడ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అదేవిధంగా వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. అనంతరం ఖప్రాయపల్లి గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఆ తర్వాత సారగండ్ల గూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామల్లో స్వచ్ఛధనం, పచ్చధనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పారిశుద్ధ్యపనులు గ్రామంలో సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నాగదేవతను ఆరాధిస్తే పరమేశ్వరుని ఆరాధించినట్లే



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పోసి భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన మహిళలు . ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ సతీమణి సంధ్యారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రావణ మాసంలో వచ్చే నాగుల పంచమి రోజున నాగ దేవతను కొలిస్తే మంచి జరుగుతుంది అని అన్నారు . నాగ దేవతను ఆరాధిస్తే సాక్షాత్తు పార్వతి పరమేశ్వరున్ని కొలిచినట్టే అని అన్నారు . ఈ కార్యక్రమంలో రమాదేవి , భార్గవి , అంజలి , పద్మ , రామ నర్సమ్మ , రీనా తదితరులు పాల్గొన్నారు .

# మల్లయ్యను ఆదుకోవాలి



**తరంగాలు / కన్నాయిగూడెం**
నెల రోజుల నుంచి కురుస్తున్న బారి వర్షాలకు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన బిల్లా మల్లయ్య అనే వ్యక్తీ ఇల్లు గురువారం రాత్రి సుమారు రెండు గంటలకు నేలమట్టమయింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణహాని జరగలేదు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి మల్లయ్య ది. ఉన్న ఇల్లు కూడా కూలిపోవడంతో నిలువనీడ లేకుండా అయింది. సంబందించిన అధికారులు మల్లయ్యను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గుర్తుతెలియని శవం లభ్యం

## -మిర్యాలగూడ రూరల్ పోలీస్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
శుక్రవారం ఉదయం 11 గంటలకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలం గుబురు చెట్ల మధ్యన గల చనిపోయిన వ్యక్తి శవం లభ్యమైనది మృతుని ప్రక్కన ప్లాస్టిక్ చేతిలో సంచిలో ఒక లీటర్ మోనోక్రోటోపాస్ పురుగుల మందు డబ్బా కలిగి ఉంది సుమారు 15 నుంచి 20 రోజుల క్రితం అక్కడ చెట్ల కింద అతను ముందు తాగి ఏదో తెలియని కారణంతో త్రాగి అక్కడక్కడ చనిపోయి ఉండవచ్చు అని ప్రకాష్ నగర్ గణేష్ నగర్ కు చెందిన ఇద్దరు యువకులు ఆంగోత్ భరత్ మహమ్మద్ రఫీ అను వారు ఈరోజు అటువైపుగా వెళ్లి శవాన్ని గుర్తించి వార్డు కౌన్సిలర్ కమిలి 8 వ వార్డు కి సమాచారం ఇవ్వగా కౌన్సిలర్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు పరిసి శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మిర్యాలగూడకు తరలించి గుర్తింపు గురించి భద్రపరచడం జరిగింది ఫుల్ చొక్కా లైట్ గ్రీన్ పూల డిజైన్ లుంగీ ధరించి ఉన్నాడు నల్గొండ నుంచి వచ్చిన క్లూస్ టీం వాళ్ళు శవాన్ని పరిశీలించడం జరిగింది.



# మహిళల ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం





**-గిరిజనులు తీవ్రవాదులు కాదు**
**అడవులలో ఖనిజ దోపిడీ తగదు**
**-రాజ్యాంగబద్ధ గిరిజన చట్టాలను పరిరక్షించాలి**
**-గిరిజన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం**

**తరంగాలు /ఖమ్మం ప్రతినిధి /ఖమ్మం:**
అడవినే జీవిత ఆధారంగా చేసుకుని బ్రతుకుతున్న గిరిజనులను తీవ్రవాదుల పేరుతో అడవుల నుండి తరిమి వేసి ,అక్కడి ఖనిజాలను మల్టీనేషన్ నేషనల్ కంపెనీలకు అప్పగించే దోపిడి తగదని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు అదే రాజ్యాంగం ప్రసాదించిన చట్టాలను పరిరక్షించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం అంతర్జాతీయ గిరిజన దినోత్సవం పురస్కరించుకొని వీర నారీమణుల ఆశయ సాధన సమితి ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తొలుత జెండాను శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించగా , పూలే చౌక్ ప్రాంతంలో గిరిజన అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి పాత బస్టాండ్ మీదుగా పాత ఎల్ ఐ సి చుట్టి ,సదస్సు జరిగే ప్రాంతం హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్ వరకు గిరిజన లంబాడి సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిభంబించే దుస్తులతో కోమల బాయ్ నృత్యం , బాలు కోలాటం నడుమ భారీ ప్రదర్శన జరిగింది. సదస్సు లో మొదట గోర్ సభ జాతీయ అధ్యక్షుడు జై సింగ్ రాథోడ్ ప్రసంగిస్తూ గిరిజనుల అభివృద్ధి , సంక్షేమం జీవన ప్రమాణాలను పెంపొందించేందుకుగాను రక్షణ కవచంగా నిలుస్తున్న రాజ్యాంగబద్ధ గిరిజన చట్టాలను నేడు కేంద్రంలోని పాలకులు తూట్లు పొడుస్తున్నారనీ ఆరోపించారు. అడవులలోని ఖనిజ సంపదను మల్టీ నేషనల్ కంపెనీలకు హస్తగతం చే సే కుట్రతో అడవులలో నివసించే గిరిజనులను తీవ్రవాదులు గా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. అన్ని గిరిజన , ఆదివాసి సంఘాలు సంఘటితంగా వీటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అభ్యుదయ వాదుల ఐక్యవేదిక రాష్ట్ర కో కన్వీనర్ పటేలు వనజ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్రంలోని పాలకులకు గిరిజనులు అంటే ఎంత ప్రేమ ఉన్నదో మణిపూర్ ఉదయం చాలు అన్నారు. గిరిజన మహిళల పట్ల మణిపూర్ లో ఎటువంటి అమానుష కృత్యాలు జరిపారో జగమంతా చూసిందన్నారు. గిరిజన అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా సంక్రమించిన రాజ్యాంగ బద్ధ చట్టాలను కలసి కట్టు గా పోరాడి పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యుదయ వాదుల ఐక్యవేదిక కన్వీనర్ గూడేల సాంబయ్య మాట్లాడుతూ గిరిజనులతో పాటు రాజ్యాంగబద్ధహక్కుల సాధనకు పరిరక్షణకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలతో కలిసి ఉద్యమాలు చేయాలని సూచించారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ కార్య దర్శి శ్రీ రాంబాబు లు మాట్లాడుతూ గిరిజన చట్టాల పరిరక్షణ కు , పాలకుల కుటిల రాజకీయాలను గిరిజన అమరవీరుల స్ఫూర్తితో అడ్డు కట్ట వేస్తామని పేర్కొన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు , వీరనారీమణుల ఆశయ సాధన సమితి సలహాదారులు పుల్లూరి నాగయ్య , సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , జిల్లా కార్యదర్శి స్పందన , ఉపాధ్యక్షురాలు జ్యోతి సహాయ కార్యదర్శి లలిత , నాయకులు జాన్ బీ,లక్ష్మీ, పార్వతి, నాగమణి, త్రివేణి, కాంచన ,రమణి ,ప్రమీల ,బుజ్జి, రమ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు దేవుళ్ళ నాగేశ్వరావు , రావెళ్ళ వెంకట్, బో డా వీరన్న నాయక్, లక్ష్మణ్ ,నాగరాజు, ప్రభాకర్ రావు ,శ్రీను ,రవిచంద్ర చౌహాన్ ,శోభన్ నాయక్, సాయి, కృష్ణా నాయక్, సతీష్ నాయక్, రవి రాథోడ్ ,రమేష్ నాయక్ లు పాల్గొనగా గాయకుడు ఫక్రుద్దీన్ బృందం గిరిజన గేయాలను ఆలపించారు.

## సీఎం సహాయ నిధి చెక్కును మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకీ ధన్యవాదాలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజు పల్లి గ్రామానికి చెందిన కావటి పద్మ , నరసింహ గత సంవత్సరం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం వైద్యం చేయించుకోవడానికి లక్ష రూపాయలు ఖర్చు కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తు పెండింగ్ లో ఉండగా తాజా మాజీ సర్పంచ్ ఎర్ర గీత విఠల్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకొని పోవడంతో ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించారు . మా సమస్యలు చెప్పగానే వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా , తాజా మాజీ సర్పంచ్ ఎర్ర గీత విఠల్ రెడ్డి , మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి , తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## కర్బూజ కాయ మీద అద్భుత నాగ పంచమి చిత్రం

**-చిత్రించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**



**తరంగాలు గజ్వేల్**
హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతనంగా కర్బూజ కాయ మీద శివలింగం, త్రిశూలం, నాగ దేవత చిత్రాలను అత్య అద్భుతంగా చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఉదయమే భక్తి శ్రద్దలతో గుడికి వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించు కుంటారు. శ్రావణమాసం అంతా కూడ భక్తులు భగవన్నామ స్మరణలో గడుపుతారన్నారు. గత సంవత్సరం అవాలతో చిత్రించానన్నాడు.

## ప్రజల భవిష్యత్తు తీర్చిదిద్దేది చదివే

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రజల భవిష్యత్తు తీర్చిదిద్దేది చదువని, ప్రతిఒక్కరు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ నుండి జెడ్పి సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలంటే చదువు ఒకటే మూలమని అన్నారు.చదువు ద్వారా ఎంతటి స్థాయినైన చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆదివాసీ సాంప్రదాయాల ద్వారా నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. ఆర్థికంగా కాకుండా, ఆరోగ్యపరంగా, ప్రకృతిలో మమేకమై, ఒక చక్కటి సంతోషకరమైన జీవనం గడపడం ఆదివాసీల నుండి నేర్చుకోవాలన్నారు. ఆదివాసీలు మారుమూల ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని,విద్యాపరంగా, ఆరోగ్యపరంగా,మౌళిక వసతుల పరంగా సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం నుండి, జిల్లా యంత్రాంగం నుండి పూర్తి మనసుతో సేవలు అందిస్తామని తెలిపారు.అనంతరం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి స్థానిక గిరిజన భవనంలో ఆదివాసీల జెండా ఆవిష్కరణ చేసి, కొమురం భీం, ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గిరిజన భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఏవో నారాయణ రెడ్డి, ఏటిడివో లు, ఏసీఎంఓ లు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ధనం -పచ్చ ధనం కార్యక్రమంలో భాగంగా డ్రైడే-ఫ్రైడే

**-ఐబీ డిఈ గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ ప్రసాద్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి(ఆగస్ట్ 5 నుంచి 9 )శుక్రవారం రోజు వరకు నిర్వహించారు. శుక్రవారం చివరి రోజున స్వచ్ఛ దనం -పచ్చ దనం కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ ప్రసాద్ గ్రామ పంచాయతి ఆవరణలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని,నీరు నిల్వలు ఉన్న పాత్రలలోని నీటిని పాత్రలలో లేకుండా తొలగించాలని అన్నారు. గ్రామంలో ఉన్న గుంతలలో నీరు నిల్వ ఉన్నట్లైన దోమలు చేరుతాయి. దోమల వలన డెంగ్యూ, మలేరియా, తదితర అనారోగ్యాలకు గురికావడం జరిగే అవకాశాలు ఉంటాయి. నీటి నిల్వ గుంటలలో లేకుండా చూసుకోవాలి అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి ప్రాణవాయువును వాతావరణ కాలుష్యం లేకుండా కాపాడుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శిరీష,అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి,అంగన్వాడీ ఆయా నస్రీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, కోల మల్లయ్య, వేముల రాములమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

**-శ్రీరక్ష హాస్పిటల్ యాజమాన్యానికి జర్నలిస్టుల కృతజ్ఞతలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నగరంలోని శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు ఏలేటి వెంకటరెడ్డి గత ఐదు రోజుల క్రితం ఖమ్మం రూరల్ మండలం జాన్ బాద్ తండా లో తన భూమిని అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్నఅనే వ్యక్తి కబ్జా చేశాడనే మనస్థాపంతో పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే.గత నాలుగు రోజులపాటు ఖమ్మంలోని శ్రీరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకటరెడ్డి మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవి) అండగా నిలబడి సహృదయాన్ని చాటుకున్నారు.నాలుగు రోజులు వైద్య సేవలు అందించిన నేపథ్యంలో కేవలం ఫార్మసి బిల్లుమినహా ..మిగతా ఖర్చుల మొత్తాన్ని ఉదారతతో పూర్తిగా మాఫీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ను ఖమ్మం జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టీ జెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వెంకటరెడ్డి కుమారుడు, కుమార్తె పాల్గొన్నారు.

## గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులపై దాతృత్వం చూపించిన మట్టేవాడ పోలీసులు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
శుక్రవారం మటువాడ గవర్నమెంట్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మట్టేవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి 20వే గోల రూపాయల విలువైన బెల్టులు,ఐడి కార్డులు మంజూరు చేయగా వాటిని శుక్రవారం మట్టేవాడ సబ్ ఇన్స్పెక్టర్,హెడ్మాస్టర్ ఎస్ విటల్ ఆధ్వర్యంలో పిల్లలకి ప్రధానం చేయడం జరిగింది.అంతే కాకుండా చమక్ ఫౌండేషన్ మహ్మద్ అజాం,కొలిపాక వైష్ణవి,కొలిపాక మమతా ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు నోట్



బుక్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ దాతలు ఇంకా ముందుకు వచ్చి ఈ స్కూలు ఆదర్శ పాఠశాలగా తయారు చేయడానికి ముందుకు రావాలని కోరడం జరిగింది. అలాగే బెల్టులు ఐడి కార్డులను ప్రధానం చేసిన మట్టేవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి ని,ఫౌండేషన్ వారిని అభినందించారు.తర్వాత స్వచ్ఛధనం- పచ్చదనంలో భాగంగా మట్టేవాడ హైస్కూల్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు బిగ్ షాక్

-ఆరెకోడు తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరిక

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి పాలేరు నియోజకవర్గంలో బిగ్ షాక్ తగిలింది.నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండా కు చెందిన పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి పొంగులేటి శిబిరంలో శుక్రవారం చేరారు.పార్టీలోకి చేరిన గుగులోతు కృష్ణ, బాణోతు శ్రీను, బాణోతు కిషన్ రావు, బాణోతు హరిదాసు, బాణోతు ఉపేందర్, బాణోతు రామ్మూర్తి కి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలోకి చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్,బాణోతు రాములు నాయక్, బాణోతు సీతారాం, భూక్య కీమా నాయక్, గునిగంటి రమేష్ , గుగులోత్ శంకర్, మాలోతు రామ్మూర్తి, మాలోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** శుక్రవారం నగరంలోని మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నగరంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు చాకచక్యంగా వలపన్ని పట్టుకున్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా కేసు పూర్వపరాలు తెలుపుతూ నగరంలోని కొత్త వాడ ఏరియాలో నిందితులు సంచరిస్తూ ఒక మహిళ తన కూతురు కలిసి మడేల్ అయ్యా గుడి నుండి ఎంజీఎం వెళ్తున్న తరుణంలో ఆ ప్రాంతంలో వీధిలైట్లు సరిగా లేకపోవడంతో చీకటిగా ఉన్నదని అదును చూసి మహిళ మెడలో నుండి రెండు తులాల గొలుసు లాక్కుని ద్విచక్ర వాహనంపై నిందితులు పరారయ్యారు. ఆ మహిళ వెంటనే స్థానిక మట్టవాడ పోలీస్ స్థానాల్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపి సబ్ ఇన్స్పెక్టర్ విట్టల్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో స్థానిక సమాచారంతో చాకచక్యంగా వ్యవహరించి శనివారం ములుగు క్రాస్ రోడ్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి స్నాచింగ్ చేసిన రెండు తులాల బంగారు పుస్తెలతాడు స్వాదీనం చేసుకున్నారు దాని విలువ సుమారుగా లక్ష యాభై వేలు విలువ ఉంటుందని తెలిపారు. నిందితులను అదుపులోని కి తీసుకొని విచారించగా ముద్దాయిలు గొల్ల అనిల్, మహమ్మద్ బాసిత్, మహమ్మద్ ఫారూఖ్ ఖాన్, మొహమ్మద్ షోయబ్ ఖాన్ గా గుర్తించారు వీరందరూ భూపాలపల్లి ప్రాంతం కు చెందిన వారిగా పోలీసులు వివరాలు వెల్లడించారు వీరు గతంలో అనేక పోలీస్ స్థానాల్లో గంజాయి కేసులో నిందితులుగా ఉన్నట్టు ఆ కేసులలో నుండి విముక్తి పొందడానికి ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లుపోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ ఉండాలని ఈ నేరంలో జలసాలకు అలవాటు పడి మత్తుకు బానిసై న యుక్త వయసు యువకులు కావడంతో పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో నేరాలు చేసి తప్పించుకోవడం ఎవరివల్ల కాదని నేర ప్రవృత్తికి దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేకమైన దర్యాప్తు చేసి చాకచక్యంగా నిందితులను అదుపులో తీసుకున్నందుకు గాను పోలీస్ శాఖ నుండి ఈ దర్యాప్తులో పాల్గొన్నా సిబ్బందికి శాఖ తరపు నుండి రివార్డులు అందజేస్తున్నామని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తెలిపారు. ఈ సమావేశంలో ఏసిపి నందిరాం నాయక్, ఇన్స్పెక్టర్ గోపి, సబ్ ఇన్స్పెక్టర్ విట్టల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఇన్స్పెక్టర్ భూపాలపల్లి అండ్ టీం,కానిస్టేబుళ్లు కాంతు,విజయ్, రాజేందర్, మధుసూదన్, ప్రసాద్, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# నీట్ ఫలితాల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలి

-బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలి

-ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** నీట్ ఫలితాల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేసి,బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని,స్థానికత విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోవాలని,ఎన్ టి ఎ ఆధ్వర్యంలో నిర్వహించి, ప్రకటించిన నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.ఎన్నో ఆశలతో నీట్ పరీక్షలు వ్రాసి, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మళ్ళీ ప్రకటించిన ఫలితాలు నిరాశను మిగిల్చాయి.నీట్ పరీక్షల్లో అక్రమాలు జరిగిన నేపథ్యంలో సుప్రీం కోర్టు మళ్ళీ ఫలితాలు ఇవ్వాలని ఆదేశించింది. కానీ తెలంగాణలోని అనేక మంది విద్యార్థులు మాత్రం మొదటి సారి ప్రకటించిన ఫలితాల్లో మంచి మార్కులు సాధించిగా,రెండవ సారి ప్రకటించిన ఫలితాల్లో మాత్రం చాలా తక్కువ మార్కులు వచ్చాయి. కానీ లో సైతం వారికి అధిక మార్కులే వచ్చాయి. దీంతో అనేక మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో వారి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కావున వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.అలాగే జీవో ఎం.ఎస్. నెం.33కు సంబంధించిన అమెండ్మెంట్ను రద్దుచేసి స్థానికత విషయంలో గత సంవత్సరము వరకు ఉన్న విధంగా చివరి ఏడు సంవత్సరాల కాలాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణ విద్యార్థులకు స్థానికత విషయంలో ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడగలరని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు పుట్కూరి ప్రణీత్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ,జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్,అఖిల్,గణేష్ లు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటిన కార్పొరేటర్ జక్కుల



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** డివిజన్లో విరివిగా చెట్లునాటి కాలుష్యరహితంగా కృషిచేయాలని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ శుక్రవారం కాజీపేట పట్టణం, 62వ డివిజన్ సోమిడీ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని చెట్లను నాటిన జక్కుల రవీందర్ యాదవ్ స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ అనంతరం ఈ సందర్భంగా...కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఆవరణలో మొక్కలు నాటి, డివిజన్లో విరివిగా చెట్లునాటి కాలుష్యరహితంగా కృషిచేయాలని ప్రజలను కోరారు.డివిజన్లో పారిశుధ్య పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు, పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని,తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాలు,పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగాఉంటే డెంగ్యూ,మలేరియా వ్యాధులు రాకుండా ఉంటాయని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని, కాబట్టి వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని ఇళ్లల్లో కూడా దొమ్మలబెడ లేకుండా పాత కుండలు, పాత టైర్లలో, డ్రమ్ములు, తదితర వాటిలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు...ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జ్ ఏ.ఈ రామన్న,నార్లగిరి శ్రీనివాస్, భాగ్యలత, హరిత, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, శానిటేషన్ సిబ్బంది, మలేరియా సిబ్బంది, జవాన్ సుశీల్, వర్ధన్, గవర్నమెంట్ స్కూల్ డిపార్ట్మెంట్ సభ్యులు, సోమిడి ప్రజలు, స్థానికులు, పాల్గొన్నారు.

# బీసీల సత్యాగ్రహ దీక్షకు తరలిరండి

– దాస్యం వినయ్ భాస్కర్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** హైదరాబాద్ లోని ఇందిరపార్క్ వద్ద శనివారం (నేడు) నిర్వహించనున్న బీసీల సత్యాగ్రహ దీక్షకు బీసీలు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కోరారు. "జాతీయ ఓబీసీ ప్రజా సంఘాల జేఏసీ"ఆధ్వర్యంలో హనుమకొండ లో బీసీ నాయకుల ముఖ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... బీసీల కుల జన గణన,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. దానిలో భాగంగా నేడు ఆగస్టు10,2024 ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలుపుతూ, బీసీ సంఘాల నాయకులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు, బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ హక్కుల కోసం పోరాడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, బీసీ నాయకులు పులి రజినీకాంత్, తాడిశెట్టి క్రాంతికుమార్, బుద్దె వెంకన్న, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, శరత్ చంద్ర, గొల్లపెల్లి వీరస్వామి, గంద్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంతాచారి, కొక్కిస్ సతీష్, రాకేష్, నరేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయములో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై పోలీస్ పరేడ్ మైదానం పరిసరాల్లో తొలి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేందుకు ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరు తాము నివాసం వుంటున్నా ప్రాంతంతో పాటు తాము పని చేసే పనిచేసే ప్రదేశాల్లో కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ముమ్మరంగా మొక్కలను నాటలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్ కుమార్,ఆర్. ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్ తో పాటు ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# పలుగు పోచమ్మ గుడి పూజా కార్యక్రమం



**కుత్బుల్లాపూర్,తరంగాలు** కుత్బుల్లాపూర్ బిజెపి కన్వీనర్ మరియు యాదవ మహాసభ తెలంగాణ జనరల్ సెక్రెటరీ జెకె శేఖర్ యాదవ్ మరియు BRS నాయకుడు బోర్ నరసింహ ముదిరాజ్ పలుగు పోచమ్మ గుడి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర యాత్ ఉపాధ్యక్షుడు నాయకుడు ఉదయ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. పూజా కార్యక్రమంలో గండి రాజు యాదవ్, గుడిబండ రవి గౌడ్, ఉదయ్ యాదవ్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి

**-మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది.ముందుగా పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.గంజాయి రవాణా,జూదం,మట్కా,గుట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5S అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,సీఐ సతీష్,ఎస్సైలు ప్రసాద్,రంజిత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసులకు స్వయంపాలన అందించాలి




**ఎటపాక : తరంగాలు**

మండల పరిధిలోని దమ్మక్క గూడెంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమరం భీం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, ఆదివాసి జెండా ను ఆవిష్కరించారు.అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ.... ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసులు ఘనంగా జరుపుకునే జెండా పండుగ , ఆదివాసి హక్కుల పండుగ " ప్రపంచ ఆదివాసి దినోత్సవం " అని అన్నారు. ఆనాడు జల్ ,జంగిల్ ,జమీన్ నినాదంతో కొమరం భీమ్ బ్రిటిష్ వారితో వీరోచితంగా పోరాటాలు చేసి ఆదివాసుల హక్కులు సాధించడం, సంరక్షించడం లో తన ప్రాణాలను సైతం త్యాగం చేశారని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ఆదివాసి ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి, స్వయంపాలన అందించాలని ప్రభుత్వాలను కోరారు. అలాగే ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అయినటువంటి పోలవరం నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ, పునరవాస ప్యాకేజీ త్వరగా,పూర్తిగా అందించి గోదావరి వరదల నుండి రక్షించి ఆదివాసులకు న్యాయం చేయాలని అన్నారు. ఆదివాసులకు గుండె కాయ లాంటి పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం ,1/70 చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు అలాగే ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో అధికరణ 29 (1 ) ప్రకారం అంతరించిపోతున్న ఆదివాసి కోయ (గోండి) భాషాలు పరిరక్షణకు, సంస్కృతి సంప్రదాయాలు కాపాడటానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకల్లో 100% స్థానిక ఆదివాసులకు కల్పించే జీవో 3 ని ప్రస్తుత ప్రభుత్వం తెచ్చిందని ఆ జీవో సుప్రీంకోర్టు కోట్టి వేసినందున నిరుద్యోగులు చాలా నిరాశ తో ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వం స్థానిక ఆదివాసి నిరుద్యోగులకు శత శాతం ఉద్యోగ నియామకాలు కల్పించే విధంగా "ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని" చేస్తే ఆదివాసి సమాజం, ఆదివాసి నిరుద్యోగులు ఈ ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి కూర నాగేశ్వరావు, కుర్సం0 రాజమ్మ, ఊకె కాంతమ్మ, కదల స్నేహ, మడకం భద్రమ్మ ,బుటారి రుక్మిణి, సోడే నాగమణి, కదల కొండమ్మ , సూట్రు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతో వ్యాధుల దూరం



**యాచారం తరంగాలు**

రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం లో భాగంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం, యాచారం మండలం గున్ గల్ గ్రామంలో మొక్కలు నాటిన డిఆర్డీఓ శ్రీలత , అడిషనల్ పిడి సక్రియా నాయక్ , యాచారం ఎంపీడీఓ సురేందర్ రెడ్డి తో కలసి మొక్కలు నాటారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడుతాయని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదానం



**వనపర్తి తరంగాలు**

సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన సందర్భంగా వనపర్తి జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ సాగర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని వనపర్తి పట్టణంలోని రామ టాకీస్ దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ సాగర్ మాట్లాడుతూ బాల నటుడిగా సినీ కెరీర్ ప్రారంభించి సూపర్ స్టార్ స్థాయికి ఎదిగి అభిమానులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధీరజ్, బాలు, తిరుపతి, ఆసిఫ్ మల్లికార్జున్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే ఆరోగ్యం



**అచ్చంపేట తరంగాలు**

అచ్చంపేట పట్టణం 5వ వార్డులో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం అచ్చంపేట మున్సిపాలిటీ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ మంతటి. క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,కమీషనర్ శ్యాంసుందర్ గారు హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.చైర్మన్ గార్లపాటి శ్రీనువాసులు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వర్షా కాలంలో మన ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరు సమాజంలో ఒక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు,ప్లాస్టిక్ వాడకం, వ్యక్తిగత పరిశుభ్రత పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.వ్యాస రచన పోటీలలో ప్రథమ బహుమతి ఫైజా ఆరవ తరగతి,ద్వితీయ బహుమతి భాగ్యలక్ష్మి ఆరవ తరగతి,తృతీయ బహుమతి సింధు ఆరవ తరగతి బహుమతులు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ గార్లపాటి శ్రీనువాసులు,కమిషనర్ శ్యాంసుందర్,పాఠశాల యాజమాన్యం కోట భాస్కర్,ఇందిరమ్మ,లావణ్య,గౌసియ,ఉదయ కుమారి,స్వప్న,సరిత,మాధవి,ప్రణీత మున్సిపల్ సిబ్బంది సాజీద్,ప్రేమ్, పార్వతి అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్ధదేవ్ భట్టాచార్య మరణం తీరని లోటు

**-మంద సంపత్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పశ్చిమబెంగల్ సిపిఎం మాజీ ముఖ్యమంత్రి బుద్ధ దేవ్ భట్టాచార్య మరణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనుకబడిన తరగతుల ప్రజలకు తీరని లోటని కే వి పి ఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు.ఈ సంధర్భంగా సంపత్ మాట్లాడుతూ...గత కొంతకాలంగా సుదీర్ఘంగా అనారోగ్యానికి గురై పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం బుద్ధదేవ్ భట్టాచార్య గచనిపోవడం మధ్య తరగతి పేద ప్రజలకి తీరని లోటు సాదాసీదాగా జీవించి ఎలాంటి ఆస్తి ఐశ్వర్యాలు కు గురికాకుండా ప్రజలే నా రాజకీయ వారసులుగా వారి యొక్క జీవితాలలో మార్పు తీసుకురావాలని ఆర్థిక ఆర్బాటలకు వెళ్లకుండా రెండు గదుల ఇంటిలో జీవితాన్ని గడుపుతూ ప్రతి మధ్యతరగతి పేదవాడు ఆర్థికంగా నిలబడాలంటే పెట్టుబడి దారి వ్యవస్థని కూల్చడమే సరైన మార్గమని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన ముఖ్యమంత్రులలో తను ఒకరిగా జీవించాడని,ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో పెట్టుబడిదారు వ్యవస్థ,కుల వివక్షత అంటరానితనం రూపుమాపడం కోసం ప్రజల్లో ఒక చైతన్యాన్ని తీసుకు రావడం ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చే విధంగా పోరాటాలను చేయాలని అలాగే నిరంతరం కమ్యూనిస్టులని విమర్శించే కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అతుకుల బొంత సిద్ధాంతం జర్మనీ సిద్ధాంతం అనే ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు,ప్రొఫెసర్లు, మేధావులు,సైతం తన యొక్క జీవితం గురించి చెప్పుతూ తన యొక్క మృతి భారతదేశ ప్రజలకు తీరని లోటు అని చెప్పేసి అని అనడం ఆచరణాత్మకమైన జీవితం అంటే కమ్యూనిస్టు నాయకులదే అని కనబడుతుంది అందువల్ల యువతులు యువకులు విద్యార్థులు బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయ సాధనం కోసం ముందుకు నడిచినప్పుడు మాత్రమే తనకు ఘనమైన నివాళులర్పించిన వాళ్ళము అవుతామని వారు అన్నారు ఈ యొక్క ఘనమైన నివాళి కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మంద మల్లేశం లేని న్,ఫోటో వీడియో గ్రాఫర్ చిలుక జంపన్న,రేణిగుంట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**యాచారం తరంగాలు**

భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పంచాయితీ కార్యదర్శి కిషన్ నాయక్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం యాచారం మండలం నక్కర్త – మేడిపల్లి గ్రామంలో గ్రామ మొక్కలు నాటారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. పరిశుభ్రత పర్యావరణం దెబ్బ తినడంతో వింత వ్యాధులు అంటువ్యాధులు ప్రబలుతాయని వీటిని అరికట్టాలంటే సమిష్టిగా పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతే కాకుండా విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయి అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల సందర్శన మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది

**-ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లో నూతనంగా నిర్మించిన నాగుల ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ సందర్శనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అలాగే దైవనామస్మరణ మనలోని చెడును తొలగించి మంచిని పెంపొందిస్తుందన్నారు. అనంతరం భౌరంపేట్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవ వేడుకలల్లో పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్, కామేష్, బాబీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

శనివారం 10, ఆగష్టు 2024

తరంగాలు
Tharangalu Daily News Paper

# నేను ఒంటరినని చెప్పలేదే: కీర్తిసురేశ్



కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నటి కీర్తి సురేశ్ తెలిపారు. తాను నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందాయని.. దాంతో చాలామంది తనని విపరీతంగా విమర్శించారని ఆమె చెప్పారు. వారి మాటల వల్ల కొన్ని సందర్భాల్లో తాను ఎంతో బాధపడ్డానని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. అంతేకాకుండా తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ తాను సింగిల్ కాదని తెలిపారు.వర్క్ లైఫ్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. మనసుకు నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నా. కెరీర్ ఆరంభంలో నేను యాక్ట్ చేసిన చాలా చిత్రాలు ఎ÷-లాప్ అయ్యాయి. దాంతో నేను ఎన్నో ట్రోల్స్ ఎదుర్కొన్నా. నాకు తెలిసి అత్యధిక ట్రోల్స్ ఎదుర్కొన్న దక్షిణాది నటిని నేనే. 'మహానటి' తర్వాత నాపై ట్రోల్స్ తగ్గాయి. విమర్శలను నేనూ స్వాగతిస్తా. వివరణాత్మక విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటా. కానీ, కొంతమంది కావాలని నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటారు. వాటిని పెద్దగా పట్టించుకోను. ఎక్కడా రియాక్ట్ కాను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని భావిస్తున్నా అని కీర్తి సురేశ్ తెలిపారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగించడమే పెళ్లి అని నా భావన అని అన్నారు. దీంతో విలేకరి సింగిల్‌గా ఉంటున్నారు. బోర్‌గా అనిపించడం లేదా? అని ప్రశ్నించగా.. సింగిల్ అని నేను చెప్పలేదుగా అని నవ్వుతూ బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. కీర్తిసురేశ్ రిలేషన్‌లో ఉన్నారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆమె పరోక్షంగా చెప్పిందనుకుంటున్నారు. కీర్తిసురేశ్ నటించిన తాజా చిత్రం 'రఘు తాత'. సుమన్‌కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. మరోవైపు, ఆమె 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా ఈ సినిమా సిద్ధమవుతోంది.




# వినూత్న కథాంశంతో సింబా

ఓ వైపు దర్శకునిగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే మరోవైపు కథా రచయితగా వినూత్నమైన కాన్సెప్ట్‌తో పలు సినిమాలకు షోరన్నర్ గా వుంటున్నారు దర్శకుడు సంపత్ నంది. గాలిపటం, పేపర్ బాయ్, ఓదెల రైల్వేస్టేషన్ ఆయన కథలతో వచ్చిన సినిమాలే. ఇప్పుడు ఆయన కథతో మరో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అదే 'సింబా'. రంగస్థలంలో పవర్ ఫుల్ రోల్స్ లో ఆదరగొట్టిన జగపతి బాబు., అనసూయ లాంటి స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించడంతో సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రకృతి నేపథ్యంలో ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్, సైంటిఫిక్ ఎలిమెంట్స్ జోడించి మురళీ మనోహర్ రెడ్డి తీసిన 'సింబా' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో ఓ దారణ హత్య జరుగుతుంది. చనిపోయిన వ్యక్తి పార్థ(కబీర్ సింగ్) గ్రూపుకి సంబధించిన కీలక వ్యక్తి. దీంతో ఈ కేసును సీరియస్ గా తీసుకుంటారు పోలీసులు. విచారణ జరుగుతుండగానే మరో హత్య జరుగుతుంది. ఈ రెండు హత్యల వెనుక స్కూల్ టీచర్ అక్షిక(అనసూయ), ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఫాజిల్(శీనాథ్ మాగంటి) ఉన్నారని నిర్ధారించిన పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేస్తారు. ఇంతలో వీరిద్దరిని చంపాలని చూసి వ్యక్తి పోలీసుల సమక్షంలోనే హత్యకు గురౌతాడు. తర్వాత ఏం జరిగింది ? అసలు ఈ వరుస హత్యలకు కారణం ఏమిటి ? ఎవరు చంపుతున్నారు ? పార్థకి, హత్యలు చేస్తున్న వ్యక్తికి లింక్ ఏమిటి ? ఇందులో పురుషోత్తమ్ రెడ్డి(జగపతిబాబు) పాత్ర ఏమిటి ? ఇదంతా మిగతా కథ. 'సింబా'లో బయోలాజికల్ మెమరీ కాన్సెప్ట్ ఆధారంగా ఒక రివెంజ్ డ్రామాగా ఈ కథని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకునేలానే వుంటుంది. ముఖ్యంగా ఒక క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో పర్యావరణం, పకృతి పరిరక్షణ




# ఎన్టీఆర్.ప్రశాంత్ నీల్ కాంబినేషన్

## పూజా కార్యక్రమలతో ప్రారంభం


జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో 'ఎన్టీఆర్31' శుక్రవారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇరు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' సినిమాలతో సక్సెస్ రేస్‌లో ఉన్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో సినిమాను ప్రకటించి చాలాకాలమైంది. తారక్ ఆర్‌ఆర్‌ఆర్, తదుపరి దేవర చిత్రాలతో బిజీగా ఉండటం, నీల్ సలార్ షూటింగ్‌తో బిజీగా ఉండటంతో సినిమా ప్రారంభం డిలే అయింది. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా కోసం అభిమానులు ఎంతో ఆతురతగా ఎదురు చూస్తున్నారు. 2026 జనవరి 9 ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని అందరూ ఓ యాక్షన్ సినిమాలా భావిస్తారని నేను ముందే ఊహించాను. కానీ నేను నా జానర్‌లోకి వెళ్లాలనుకోవట్లేదు. నిజానికిది భిన్నమైన భావోద్వేగాలతో వైవిధ్యభరితంగా ఉండే చిత్రంగా ఉంటుంది. నాకిది చాలా కొత్త కథ' అని అన్నారు. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పేరు ఖరారు చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రాన్ని కూడా ప్రశాంత రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తోంది.

# నెక్స్ నెంబర్ వన్ భాగ్యశ్రీ బోర్సే.. రాసి పెట్టుకోవచ్చా ??

టాలీవుడ్‌లో హీరోయిన్ల కొరత అనేది ఇప్పుడు కాదు.. ఎప్పట్నుంచో ఉంది. ఎంతోమంది కొత్త హీరోయిన్లు ఇండస్ట్రీకి వస్తున్నారు కానీ ఆ సమస్య మాత్రం అలాగే కంటిన్యూ అవుతూనే ఉంది. మధ్యలో కొందరు బ్యూటీస్ కొన్ని రోజుల వరకు ఆ లోటు తీర్చినట్లు కనిపిస్తుంటారు కానీ అది మాత్రం అలాగే ఉండే నెవర్ ఎండింగ్ ఇష్యూగా మారిపోతుంది.త్రిష, అనుష్క, నయనతార లాంటి సీనియర్స్ తర్వాత.. కాజల్, రకుల్, సమంత లాంటి వాళ్లు 5-10 ఏళ్ళ వరకు హీరోయిన్స్ లేని కొరతను తీర్చేసారు. కానీ ఇప్పుడొస్తున్న హీరోయిన్లకు అంత స్టామినా ఉండట్లేదు.పట్టుమని అరడజన్ సినిమాలు చేయగానే కనీసం మ్యాప్‌లో కూడా కనిపించకుండా పోతున్నారు. ఆ మధ్య ఉప్పెన తర్వాత కృతి శెట్టి అలాగే వచ్చింది.. ఆ తర్వాత శ్రీలీల గురించి చెప్పనక్కర్లేదు.రెండేళ్ల పాటు ఏ సినిమాలో చూసినా ఈమెనే కనిపించింది. ఓ టైమ్‌లో 10 సినిమాలు చేసింది శ్రీలీల. ఏ సినిమా షూటింగ్‌కు ఎప్పుడు వెళ్తుందో కూడా తెలియనంత బిజీ అయిపోయింది. కానీ గుంటూరు కారం తర్వాత శ్రీలీల కూడా డల్ అయిపోయింది.ఇప్పుడు భాగ్యశ్రీ బోర్సే వైపు చూస్తున్నారంతా. మిస్టర్ బచ్చన్ సినిమాతో ఈ భామ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారు. మొదటి సినిమా విడుదల కాకముందే అమ్మడి గురించి అంతా ఆరా తీస్తున్నారు. కచ్చితంగా రేపు సినిమా కానీ హిట్ అయిందంటే మాత్రం.. భాగ్యశ్రీ కెరీర్ భాగ్యరేఖ మారిపోవడం పక్కా. ఆగస్ట్ 15న మిస్టర్ బచ్చన్ విడుదల కానుంది. చూద్దామిక ఏం జరగబోతుందో..?



# ఓటీటీలోకి వచ్చేసిన గోల్డ్ మెడలిస్ట్ బయోపిక్ 'చందూ ఛాంపియన్'




బాలీవుడ్ నటుడు కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'చందూ ఛాంపియన్' . బజరంగీ భాయిజాన్, ఏక్ థా టైగర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. పారాలింపిక్ బంగారు పతక విజేత మురళీకాంత్ పేట్కర్ జీవితం ఆధారంగా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం హిందీ, తమిళం, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. భారతదేశం నుంచి మొట్ట మొదటి పారాలింపిక్ బంగారు పతక విజేతగా నిలిచిన ఫ్రీస్టైల్ స్విమ్మర్ మురళీకాంత్ పేట్కర్ జీవితం ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. 1965 ఇండో-పాక్ యుద్ధంలో తీవ్రంగా గాయపడిన మురళీకాంత్ అంగ వైకల్యానికి గురయ్యారు. అయినా మొక్కవోని ధైర్యంతో 1972లో జరిగిన ప్రపంచ పారాలింపిక్స్‌లో పాల్గొని ఈత విభాగంలో గోల్డ్ మెడల్‌ను సాధించారు. ఆయన స్ఫూర్తివంతమైన ప్రయాణాన్ని ఈ సినిమాలో ఆవిష్కరించాడు దర్శకుడు కబీర్ ఖాన్. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాను నదియావాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నదియావాలా నిర్మించగా.. శ్రేయాస్ తల్పాడే, రాజ్‌పాల్ యాదవ్, విజయ్ రాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**